

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి






మెదక్ సంగారెడ్డి సిద్దిపేట

గురువారం 4 జనవరి 2024


## పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

### : జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



వివరాలు 4లో

### పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి

## మోడీ ప్రభుత్వం నిరంతర కృషి

పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్



వివరాలు 3లో

# కలెక్టర్... పాఠశాల తనిఖీ..!

- కస్తూరిబా పాఠశాలలను పరిశీలించిన కలెక్టర్ రాజర్షి షా.
- పదవ తరగతి విద్యార్థులు శత శాతం ఫలితాలు సాధించాలి.
- కస్తూర్బా పాఠశాలలో ఏప్రిల్ మొదటి వారం వరకు మౌలిక వసతులు మెరుగుపరచాలి.



మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; జిల్లాలోని టేక్మాల్, అల్లాదుర్గం మండలాల లోని కస్తూరిబా బాలికల పాఠశాలలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాల విద్యార్థులతో ఆయన మాట్లాడారు. ఆయా పాఠశాలలలో ఉన్న సమస్యలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల్లో కావలసిన మౌలిక వసతులను ఏప్రిల్ నెల మొదటి వారంలోగా పూర్తి చేయాలని టి ఎస్ ఈ డబ్ల్యూ ఐ డి సి ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డిని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం అల్లాదుర్గం కేజీబీవీ లో జరిగిన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు లో ఆయన పాల్గొన్నారు.మహిళలకు విద్య కోసం మొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే మహిళల అభ్యున్నతి కోసం అట్టడుగు వర్గాల కు చెందిన ప్రజలకు చదువు ద్వారానే అభివృద్ధి చెందుతారని , ఆడపిల్లలకు చదువు చెప్పించడం వల్ల సమాజంలో మార్పు తీసుకురావచ్చుని, ఆ కాలంలోనే మహిళా లను తన బోధనల ద్వారా విద్యావంతులను చేసిన ఘనత సావిత్రిబాయి పూలేకు దక్కుతుందన్నారు.ఈ సందర్భంగా అల్లాదుర్గం కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు. పదవ తరగతి పరీక్షల్లో కస్తూర్బా పాఠశాల విద్యార్థులు శత శాతం ఫలితాలు సాధించేలా విద్యార్థులు ప్రత్యేక ప్రణాళికతో చదువుకునేలా చూడాలని ఉపాధ్యాయులకు సూచించారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర గా ఉన్నాయని విద్యార్థులు, , అధ్యాపకులు సమిష్టిగా కృషితో మంచి పలితలకోసం ప్రయత్నం చేయాలన్నారు. రానున్న విద్యా సంవత్సరం వరకు కస్తూరిబా పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపడతాయన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, డి పి ఓ సాయిబాబా , కస్తూరిబా పాఠశాలల ఉపాధ్యాయులు , సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను కాపాడుకోవాలి

- పార్టీలు, రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ అరు గ్యారంటీల అమలు.
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ





సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; పార్టీలు,రాజకీయాల కతీతంగా ప్రభుత్వం అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అమలు చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు.బుధవారం రాయికోడ్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమానికి మంత్రి హాజరై మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుందన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలతో ప్రజల ముందుకు వచ్చిందని, ఆ గ్యారెంటీల అమలుకు ప్రజల ముంగిటికే ప్రభుత్వం వచ్చి,ప్రజల అవసరాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తుందన్నారు. ఆరు గ్యారెంటీలలో ఇప్పటికే పేదలకు సంబంధించిన ఆరోగ్యశ్రీని ఐదు లక్షల నుండి పది లక్షలకు పెంచి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మిగిలిన నాలుగు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేదవారికి అవసరమైన అన్నింటిని రాబోయే కాలంలో అందిస్తామన్నారు.ప్రభుత్వ భూములను రక్షించుకోవాలన్నారు. పాఠశాల స్థలం ఆక్రమణకు గురైందని, అట్టి స్థలాన్ని కాపాడుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.గతంలో రాయి కోడ్ శివారులో గల 450 ఎకరాల భూములు లాగేసుకునే ప్రయత్నం చేశారని,కోర్టును ఆశ్రయించి, స్టే తీసుకురావడమైందన్నారు. మళ్లీ సర్వే చేసి సంపూర్ణ హక్కులు కల్పి స్తామన్నారు. రోడ్లు, ఆస్పత్రుల నిర్మాణం, సబ్ స్టేషన్లు, పీహెచ్సీలు మంజూరు చేసుకుని,రాబోయే కాలంలో పేదవారికి అవసరమైన అన్నింటిని అందిస్తామని అన్నారు. కద్బుల్, సింగితం ప్రాంతంలో దవఖాన మంజూరు చేసే దిశగా కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.రాయికోడ్ గ్రామంలో బీసీలకు సంబంధించి స్మశాన వాటిక కావాలని సర్పంచ్ కోరగా,వెంటనే స్పందించిన మంత్రి ఎక్కడైనా ప్రభుత్వ భూమి ఉంటే సర్వే చేయించి స్మశాన వాటికకు కేటాయించాలని కలెక్టర్కు సూచించారు.అనంతరం మంత్రి పలువురు మహిళల నుండి దరఖాస్తులను స్వీకరించి రసీదులను అందజేశారు.కార్యక్రమానికి ముందు సభలో ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి ఎల్లయ్య, మండల ప్రత్యేక అధికారి జగదీష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఎంపీడీవో, తహసిల్దార్, ఆయా శాఖల అధికారులు,గ్రామ సర్పంచ్ ,ప్రజలు పాల్గొన్నారు.

## భార్య, అత్తపై కత్తితో దాడి

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; మా కాపురానికి అత్త అడ్డు వస్తుందని ఓ వ్యక్తి భార్య అత్తపై విచక్షణ రహితంగా కత్తితో పొడిచాడు. అత్త అక్కడికక్కడే మృతి చెందగా విషమంగా ఉన్న భార్యను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. ప్రత్యక్ష సాక్షుల కథనం మేరకు మండలంలోని రుద్రారం గ్రామానికి చెందిన సాయిబాబా(26)తో మండలంలోని ఇస్నాపూర్ గ్రామానికి చెందిన సత్యవతి (22)కి 2021లో వివాహమైంది. కాగా కొంతకాలంగా అత్త శాంతమ్మ తరచూ తమ కాపురానికి అడ్డుపడుతుందని గొడవలు జరిగేవి. కాగా బుధవారం సాయంత్రం ఇస్నా పూర్ పద్మారావు కాలనీ లో ఇంట్లో అత్త శాంతమ్మ (40) భార్య సత్యవతి (22) పై కత్తితో విచక్షణ రహితంగా దాడి చేశాడు. అత్త కడుపులో పొడవడంతో అక్కడికక్కడే మృతి చెందింది. అడ్డొచ్చిన భార్య మెడ పై కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలు పాలయింది. సమాచారం అందుకున్న పటాన్ చెరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సత్యవతి పరిస్థితి విషమంగా ఉండడంతో హుటాహుటిన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతురాలిని పోస్టుమార్టం నిమిత్తం పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. నిందితుడు పటాన్ చెరు పోలీస్ స్టేషన్ లో లొంగిపోయాడు. కాగా వారికి రెండు సంవత్సరాల పాప, ఆరు నెలల బాబు ఉన్నాడు. మృతురాలి భర్త శంకర్ పిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## అక్కడికక్కడే మృతి చెందిన అత్త

- భార్య పరిస్థితి విషమం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలింపు

# అక్రమ అనుమతులు, నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోండి

## మాజీ సర్పంచ్ జమ్మి నాగమణి దేవేందర్



కొంపల్లి మేజర్ న్యూస్ : కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి, కొంపల్లి గ్రామాలు, గండిమైసమ్మ దుండిగల్ మండలం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో అక్రమ అనుమతులు, అక్రమ నిర్మాణాలపై ప్రమేయం ఉన్న వారిపై చర్యలు తీసుకోవాలని, అలాగే కొంపల్లి మున్సిపాలిటీ ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి ప్రధాన సమస్యలైన డ్రైనేజీ సమస్య రోడ్ల సమస్యలను కూడా నాయకులు మైనంపల్లి హనుమంతరావు ఆధ్వర్యంలో కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ గౌడ్ మాజీ సర్పంచ్ జమ్మి నాగమణి దేవేందర్ ఉప్పల్ రాజేష్ లు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ దాన కిషోర్ కి ఒక వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపల్ అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా వారు పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ మున్సిపాలిటీలో ఫాక్స్ సాగర్ ట్యాంక్ వద్ద దూలపల్లి ప్రాంతం ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ఏరియాలో ఫ్యాక్టరీలు, పరిశ్రమలు, నివాస గృహాల సంఖ్య పెరుగుతున్నాయని అన్నారు. మున్సిపల్ అధికారులు జీ+2 నిర్మాణానికి మాత్రమే నివాస భవనాల నిర్మాణానికి అనుమతులు జారీ చేసినా అక్కడికక్కడే జీ+5 నిర్మాణాలు చేస్తున్నారని తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఫీల్డ్ సిబ్బంది కమలాకర్, ఇలేష్, జనార్ధన్ అనుమతులకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టాలని భవన యజమానులను ప్రోత్సహిస్తున్నారన్నారు. కొంపల్లి మున్సిపాలిటీలో చాలా భవనాలు అనుమతులకు వ్యతిరేకంగా ప్రతులు జతచేయబడ్డాయి వారు నేరుగా భవన యజమానుల నుండి లంచం డిమాండ్ చేస్తూ ప్రయోజనం పొందుతున్నారని తెలిపారు. ఈ విషయమై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి కొంపల్లి మున్సిపాలిటీలో అక్రమ భవనాలను గుర్తించాలని, ఈ అధికార యంత్రాంగాన్ని సవినయంగా కోరుతున్నామని తెలిపారు.

# సమస్యలను పరిష్కరిస్తాం

## - కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి



హయత్ నగర్ మేజర్ న్యూస్: డివిజన్ పరిధిలోని ఆయా కాలనీల్లోని సమస్యలను పరిష్కరిస్తామని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. బుధవారం మార్నింగ్ వాక్ లో కార్పొరేటర్ భాగంగా డివిజన్ లోని ఆర్టీసీ మజ్దూర్ కాలనీలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ వాసుల సమస్యలు, కాలనీలో చేపట్టవలసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి అడిగి తెలుసుకున్నారు. పరిశుభ్రత, స్ట్రీట్ లైట్స్, వివిధ సమస్యల పై వివరించగా కార్పొరేటర్ స్పందించి అధికారులతో సమీక్షించి పటిష్టమైన ప్రణాళికతో కాలనీ వాసుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సూర్య, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు నర్సింహా రెడ్డి, అమల్, శ్రీధర్ రెడ్డి, సాయి, తిరుమలేష్, విజయ్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ నగర్‌లో ఇంటింటికి శ్రీ రామ స్వర్శ అక్షింతల పంపిణీ

## కార్యక్రమంలో పాల్గొన్న కాలనీ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణనగర్‌లో బుధవారం కాలనీ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్ ఆద్వర్యంలో శ్రీ రామస్వర్శ అక్షింతల పంపిణీ కార్యక్రమం జరిగింది. మొదట కాలనీలోని ఆలయంలో అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కాలనీలోని గడపగడపకు అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుట్ల నర్సింహ్మాయాదవ్ మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణ నిర్మాణానికి ఆదర్శవంతమైన పాలన అందించిన అయోధ్య శ్రీ రామ జన్మభూమి ప్రారంభోత్సవం సందర్భంగా యజ్ఞ అక్షింతలు దేశ వ్యాప్తంగా ఇంటింటికి పంపిణీ చేయడం ప్రతి ఒక్కరు హర్షించదగ్గ విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అంజయ్య, వెంకటేష్, ఉపేందర్‌రెడ్డి, యాదగిరిరావు, కైలాష్, లింగం యాదవ్, సత్యం, కిషోర్, అశిష్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



# దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేయాలి : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణను వేగవంతం చేయాలనీ, ప్రజా పాలన దరఖాస్తులలో నెలకొన్న సందేహాలను ప్రజలకు నివృత్తి చేయాలని కె.యం.ప్రతాప్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కుత్బుల్లాపూర్ సర్కిల్ -25, జిహెచ్ఎంసికి సంబంధించిన సానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు (స్ఫా), దుండిగల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, జగద్గిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు నూతన సంవత్సరం సందర్భంగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కె.యం.ప్రతాప్, యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి. విశాల్ గౌడ్ లను కలిసో నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియజేసారు.

# సీసీ రోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్



హయత్ నగర్ మేజర్ న్యూస్: మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని పవనగిరి కాలనీ పేస్-3, సిరి హిల్స్ కాలనీ లింక్ రోడ్డు పనులను బుధవారం కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ర్యాంపులు, రోడ్డుకు అడ్డుగా ఉన్న చెట్లు తీసివేసి మంచి విశాలమైన రోడ్డు నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. అలాగే కాలనీవాసులు అడిగిన నేతాజీ పార్క్ వరకు సీసీ రోడ్డు వేయిస్తానని తెలియజేశారు. శివం హిల్స్ నుంచి శ్రీకృష్ణ హిల్స్, శివగంగా కాలనీ, సిరి హిల్స్ లింకు రోడ్డులో డ్రైనేజీ పూర్తయిన వెంటనే సీసీ రోడ్డు ను వేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిరి హిల్స్ కాలనీ అధ్యక్షుడు రాగెట్టి రాజిరెడ్డి, బడుగు హరినాథ్, పొలగాని సంపత్ గౌడ్, కర్ణాకర్, పాతూరి శ్రీధర్ గౌడ్, రోహిత్ రెడ్డి, పారంద సాయి, కడారి యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ మేయర్



నిజాంపేట్ మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమానికి అనూహ్య స్పందన వస్తుందని, జనం తాకిడితో ప్రజాపాలన కేంద్రాలు కిటకిటలాడుతున్నాయని మరోవైపు ప్రజలకు ఇబ్బంది కలగకుండా అధికారులు అదనంగా కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పెట్టకుండా చూసుకోవాలని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 1వ వార్డ్ లో బాచుపల్లిలో హరితవనం కాలనీలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాన్ని డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ సందర్శించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ ధరఖాస్తుదారులు అర్హులైన ప్రతీ ఒక్క సంక్షేమ పథకానికి ధరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూసే బాధ్యత అధికారులదేనన్నారు.

# వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం : కోలన్ వీరేందర్ రెడ్డి, జంధన్

నిజాంపేట్ మేజర్ న్యూస్ :వందల సంవత్సరాల నిరీక్షణ అనంతరం అయోధ్యలో భవ్య శ్రీరామమందిర నిర్మాణం జరుగుతోందని, జనవరి 22న జరిగే బాల రాముని విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం యావత్ హిందూసమాజానికి గొప్ప పర్వదినమని కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, జర్ది సాయినురాగ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జంధన్ పేర్కొన్నారు. బుధవారం 18వ డివిజన్ సాయి అనురాగ్ కాలనీ అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను జర్ది సాయినురాగ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జంధన్, శంకర్రావు, కాలనీ సభ్యులు కలిసి అయోధ్యలో శ్రీరాముల వారికి పూజలు చేసిన అక్షింతలను ఇంటింటికి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామ జన్మభూమి ఉత్తర ప్రదేశ్ లోని అయోధ్యలో రామ మందిర నిర్మాణం కోట్లాది హిందువుల కల అని అన్నారు. శ్రీరామ అక్షింతలు నెత్తిపై చల్లుకొని స్వామి వారి ఆశీర్వాదం తీసుకోవాలని అన్నారు. ప్రాణ ప్రతిష్ట జరిగిన రోజు రాత్ర ప్రతి ఇంటి ముందర 5 దీపాలను వెలిగించి పండుగ చేసుకోవాలని కోరారు.



# పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి మోడీ ప్రభుత్వం నిరంతర కృషి

## పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విట్టల్



పెద్ద శంకరంపేట్ మేజర్ న్యూస్ : పేద బడుగు బలహీనవర్గాల అభివృద్ధికి ప్రధానమంత్రి మోడీ కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని పెద్ద శంకరంపేట మండల బిజెపి అధ్యక్షులు కోణం విఠల్ అన్నారు.. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఆరేపల్లి లో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను గ్రామస్తులకు ఎల్ఈడి స్క్రీన్ ద్వారా వివరించడం జరిగింది.. పేద అణగారిన వర్గాలకు సామాజిక భద్రత కల్పించడం కోసం పిఎం జనధన్ యోజన.. పిఎం సురక్ష భీమా యోజన పీఎం జీవనజ్యోతి భీమా యోజన.. తదితర పథకాలను అమలు చేస్తున్నామన్నారు.. ప్రపంచంలోనే భారీ ఆరోగ్య హామీ కార్యక్రమం ఆయుష్మాన్ భారత్ కార్యక్రమాన్ని దేశవ్యాప్తంగా మోడీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని వివరించారు.. మహిళల సాధికారత కోసం ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకం ద్వారా గ్యాస్ సిలిండర్లను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. సరైన పౌష్టిక ఆహారం కార్యక్రమం కింద మహిళలకు బాలికలకు ఎన్నో ప్రయోజనాలు కల్పించే విధంగా పౌష్టికాహారాన్ని అందించడం జరుగుతుందన్నారు.. రైతు సంక్షేమానికి భరోసానిస్తూ పీఎం కిసాన్ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు.. దేశవ్యాప్తంగా ఆహార భద్రత భరోసా కింద పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన ద్వారా ఇంటింటికి ఉచితంగా ఆహార ధాన్యాలను పంపిణీ చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ బ్యాంక్ నోడల్ అధికారి వినయ్ కుమార్.. సర్పంచ్ రుక్మిణి బాయ్.. మండల వైద్యాధికారులు వేదశ్రీ.. ఏపీఎం గోపాల్ వేదాద్రి.. వైద్య సిబ్బంది సాయిలు.. యాదయ్య.. వెటర్నరీ సిబ్బంది మహేందర్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి అజ్మత్.. మండల బిజెపి నాయకులు బండల శ్రావణ్ కుమార్ మంగళ కృష్ణ తదితరులు పాల్గొన్నారు...

## అక్రమ నిర్మాణాదారుల పై క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### ఆర్ఐ జయప్రకాష్ నారాయణ



జిన్నారం మేజర్ న్యూస్:జిన్నారం మండలం పరిధిలోని కాజిపల్లి గ్రామంలో 181 సర్వే నెంబర్ లో కొందరు వ్యక్తులు చేపట్టిన అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు చర్యలు చేపట్టారు. సర్వే నెంబర్ 181లో అక్రమ నిర్మాణాల పనులను అడ్డుకొని పనులు చేపట్టేందుకు ఉపయోగిస్తున్న సామాగ్రి స్వాధీనం చేసుకున్నారు.ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నం చేసిన వారిపై క్రిమినల్ చర్యలు చేపడతామన్నారు. కాజిపల్లి సర్వే నంబర్ 181లో గతంలో ఇదేవిధంగా ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి అమ్ముకున్న వ్యవహారం రెవెన్యూ అధికారులకు తెలిసి హెచ్చరించారు. అయినా సదరు వ్యక్తి అధికారుల సూచనలు లెక్కచేయకుండా మరల ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించడంతోపాటు ప్రభుత్వ స్థలాలు అమాయకమైన ప్రజలకు అమ్మి కోట్లు సంపాదిస్తున్న భూకబ్జాదారులు రెవెన్యూ అధికారి జయప్రకాష్ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించేందుకు ఎవరు ప్రయత్నించినా ఉపేక్షించేది లేదని అలాంటి వారిపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## గ్యారెంటీ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### – కాంగ్రెస్ పార్టీ నాయకులు శివారెడ్డి



గజ్వేల్, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు శివారెడ్డి సూచించారు. బుధవారం గజ్వేల్ మండలం బెజగామా గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమంలో 6 గారంటీ పథకాల దరఖాస్తు కేంద్రాలను మండల ఎంపిడిఓ మచ్చేదర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం 100 రోజుల్లో 6 గ్యారంటీ పథకాలను కచ్చితంగా ప్రారంభించి అమలు చేస్తామని తెలిపారు. అందులో భాగంగానే బెజగామ గ్రామంలో ప్రజా పాలన ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని శివారెడ్డి తెలిపారు.

## అభయహస్తం కార్యక్రమాన్ని పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



గజ్వేల్, మేజర్ న్యూస్; తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తం కార్యక్రమాన్ని బుధవారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 2 మరియు 4 వ వార్డులలో స్థానిక కౌన్సిలర్ తో కలిసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు బొల్లిపల్లి బాలమణి శ్రీనివాస్ రెడ్డి, పంబాల అర్చన శివకుమార్, వార్డ్ అధ్యక్షులు కనకయ్య, వార్డ్ ప్రజలు, మున్సిపల్ అధికారులు, మహిళలు, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన బీజేపీ రాష్ట్ర నాయకులు పులిమామిడి రాజు

సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈ రోజు సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని వారి కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన పులిమామిడి రాజన్నగారు తదనంతరం వారు మాట్లాడుతూ భారతదేశంలో ప్రముఖ సంఘ సంస్కర్తలలో సావిత్రీబాయి పూలే ఒకరని ఆమె దేశంలో తొలి ఆదర్శ ఉపాధ్యాయిని. బ్రిటిష్ పాలన నాటి ప్రజల స్థితిగతులు, విద్య, సాంఘిక దురాచారాలు, సతీ సహగమనం, బాల్య వివాహాలు సావిత్రీబాయిని కదిలించాయని . మహారాష్ట్రలో సతారా జిల్లాకు చెందిన నయ్‌గావ్‌లో 1831వ సంవత్సరం జనవరి 3వ తేదీన సావిత్రీబాయి జన్మించిందని ఈమెది కూడా బాల్య వివాహమే. ఆమె వివాహం సంఘసంస్కర్త జ్యోతిరావు పూలేతో జరిగిందని . వివాహానంతరం సావిత్రీబాయికి విద్యాభ్యాసం చేసి ఉపాధ్యాయ శిక్షణ ఇప్పించారని కుల వ్యవస్థ నిర్మూలనకు, పీడిత తాడితుల కొరకు,1848వ సంవత్సరంలో మహారాష్ట్రలోని పుణే లో ఒక ఇంట్లో బాలికల పాఠశాలను సావిత్రీబాయి ప్రారంభించడం జరిగిందని ఈ పాఠశాల నడపటం ఉన్నత, అగ్రవ ర్ణాలకు నచ్చలేదు. దీంతో సావిత్రీ బాయిపై వేధింపులకు, భౌతికదాడు లకు చేసేవారని బాలికల చదువు కోసం, విద్యాభి వృద్ధి కోసం సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేసిందని తన జీవితాన్ని త్యాగం చేసి విద్యాబోధనకు, బాలికలకు అంకిత మైంది. సాంఘిక దురాచారాల నిర్మూలన కోసం పెద్దలతో ఘర్షణ పడవలసివచ్చినా బెదరలేదు. వితంతువులకు శిరోముండనం చేయబోమంటూ క్షురకులను చైతన్యవంతులను చేసిందిని క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రీబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగొందుతూనే ఉంటుంధని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పిట్టల రమేష్, కంది మల్లేష్, శ్రీనివాస్, తిరుమల్, ప్రభాకర్, యాదగిరి, చిద్రుప్ప మహేష్, రమేష్,రాము పీఎంర్ యువసేన నాయకులు అనిల్, హరీష్, గుణాకర్, వెంకట్, సోమశంకర్, చిన్న,నందు,అఖిల్, బస్వరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం తీరుపై లారీ డ్రైవర్ల నిరసన



పెద్దశంకరంపేట మేజర్ న్యూస్ : ప్రమాదం జరిగినపుడు వాహన డ్రైవర్ ఆ ప్రదేశం నుంచి విడిచిపోతే అతనికి 10 ఏళ్ల జైలు, రూ.7 లక్షల జరిమానా విధించేలా నిబంధన తీసుకువచ్చిన కేంద్రం తీరుపై పెద్దశంకరంపేటలో లారీ డ్రైవర్లు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం పేట బస్టాండ్ నుంచి రాణా వరకు నిరసన ర్యాలీ చేపట్టి నిబంధన ఎత్తివేయాలని కోరారు. ఏడాదికి ఒక డ్రైవర్ రూ. లక్ష కూడా సంపాదించలేని స్థితిలో ఉంటారని ఇలాంటి కఠిన నిబంధన ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన ర్యాలీలో హుస్సేన్, యాదుల్, ధన్రాజ్, మౌలాన, హమీద్, వీరాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి అయోధ్య రాముడి అక్షింతలు



బెజ్జంకి,సూర్యన్యూస్: అయోధ్య శ్రీరామ మందిరంలో ప్రాణ ప్రతిష్ట పూజిత అక్షింతల ఊరేగింపు మహోత్సవం మండల పరిధిలోని గూడెం గ్రామంలో సర్పంచ్ దేవ రాజశ్రీ ఆధ్వర్యంలో మంగళవారం చేపట్టగా గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ అయోధ్య నుండి వచ్చిన అక్షింతలకు గూడెం హనుమాన్ దేవాలయంలో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం అక్షింతల వితరణ కార్యక్రమం చేపట్టి ఇంటింటికి రాముని అక్షింతలను అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయం రామనామ స్మరణతో మారు మోగింది.కార్యక్రమానికి గొప్ప స్పందన లభించిందని ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ప్రతి గడప నుండి హారతులతో స్వాగతం పలికారని సర్పంచ్ రాజశ్రీ తెలిపారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన

- మహనీయుల ఆశయాలు సదా ఆచరణీయం
- గుమ్మడిదలలో చత్రపతి శివాజీ విగ్రహం ఆవిష్కరణ

**: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



గుమ్మడిదల మేజర్ న్యూస్:మహనీయుల ఆశయాలు సదా ఆచరణీయమని, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన అందిస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన గుమ్మడిదలలో బుధవారం నూతనంగా నిర్మించిన శ్రీ శ్రీ శ్రీ హనుమాన్ దేవాలయం విగ్రహ ప్రతిష్టాపన, వర్తక సంఘం నూతన కార్యాలయం ప్రారంభోత్సవం, జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో ఏర్పాటు చేసిన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ.. నూతన దేవాలయాల నిర్మాణాలకు సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ వ్యాప్తంగా సొంత నిధులతో మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేస్తూ వారి ఆశయాలను భవిష్యత్తు తరాలకు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పిటిసి కుమార్ గౌడ్, గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మంజుల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బొల్లారం మున్సిపాలిటీలో మహా యజ్ఞంలా ప్రజాపాలన కార్యక్రమం

**: ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి**

జిన్నారం మేజర్ న్యూస్:బొల్లారం మున్సిపాలిటీ లో ప్రజాపాలన 6 గ్యారెంటీల కార్యక్రమం మహాయజ్ఞంలా దరఖాస్తు దారుల రద్దీతో కలకలలాడుతుంది. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు మల్లన్న బస్తీ,17వ వార్డు బాలాజీ నగర్,6వ వార్డు కేబీఆర్ కాలనీలలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించి, దరఖాస్తుకు సంబంధించిన వివరాలను,రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దరఖాస్తు దారులను ఉద్యేశించి పంపిన సందేశాన్ని చదివి వినిపించిన పటాన్ చెరు నియోజకవర్గ కాంగ్రెస్ నేత బొల్లారం మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డి అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వివిధ వార్డుల కౌన్సిల్లర్లు,మున్సిపల్ సిబ్బంది,వివిధ శాఖల అధికారులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొనడం జరిగింది.



# ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి, సర్పంచ్ మ్యకల చంద్రశేఖర్ రెడ్డి

కోహెడ మేజర్ న్యూస్: తీగలకుంటపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన అభయ హస్తం ప్రజా పాలన 6 గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి గ్రామ సర్పంచి మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్లు చేయూత పథకాల కొరకు దరఖాస్తులను గ్రామంలో ఏర్పాటు చేసిన కౌంటర్లు లో గ్రామ ప్రజలు ఇవ్వాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మ్యాకల చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ తడకల రాజిరెడ్డి,ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బస్వరాజు శంకర్,ఎంపీడీవో మధుసూదన్ ,అగ్రికల్చర్ ఏవో భోగేశ్వరస్వామి,ఏఈవో రేఖ,ఏపీఎం బబురు తిరుపతి,కార్యదర్శి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ శెట్టి సుధాకర్,పార్టీ అధ్యక్షుడు కోతి భాస్కర్, ఇట్టిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఇట్టిరెడ్డి మహేందర్ రెడ్డి,ఇట్టిరెడ్డి నరసింహారెడ్డి,చిలుపూరి సనత్ రెడ్డి,గ్రామ పంచాయితీ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు



# మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావును కోకాపేట నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు

తూప్రాన్ మేజర్ న్యూస్ : మల్కాపూర్ ఆదర్శ గ్రామ ఉపసర్పంచ్ పంజాల ఆంజనేయులు గౌడ్, బిఆర్ఎస్ నాయకులు మన్నే నవీన్ యాదవ్, జింక శేఖర్, పిట్ల కరుణాకర్, జిన్న కృష్ణ,లు. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికలకు కార్యకర్తలు సమాయత్తంగా ఉండాలని ఈ సందర్భంగా హరీష్ రావు సూచించారు.



# గుర్తు తెలియని వ్యక్తి మృతి



బెజ్జంకి, సూర్యన్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి అక్కడిక్కడే మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని రేగులపల్లి గ్రామ శివారులోని రాజీవ్ రహదారిపై బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతి చెందిన వ్యక్తి ఎత్తు 5.5 అడుగులు,గోదుమ రంగు ప్యాంట్,నీలం రంగు చోక్కా దరించి ఉన్నాడని మృతుని వివరాలు తెలిసిన వారు బెజ్జంకి పోలీస్ స్టేషన్ సిబ్బందికి తెలియజేయాలని ఎస్ఐ నరేందర్ రెడ్డి తెలిపారు. రేగులపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని సిద్దిపేట ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీలో భద్రపరిచినట్టు ఎస్ఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, దామోదర్ రాజనర్సింహా మాజీ ఎంపీ సురేష్ సెట్కర్



రాయికోడ్ , సూర్య మేజర్ న్యూస్ మండల కేంద్రమైన రాయికోడ్ వార్డ్ మెంబర్, 2023 సీడీఆర్ ఎలక్షన్ టీం మెంబర్ గువ్వ భీమన్న తమ్ముడు పాండు-విజయలక్ష్మి తో బుధవారం వివాహం నిశ్చయించడం జరిగింది,ఈ వివాహానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహమహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి

**: జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్**



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి ; మార్చ్, 2024లో జరగనున్న పదవ తరగతి పరీక్ష ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలిపేలా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ కోరారు. బుధవారం కలెక్టర్ తన చాంబర్లో జిల్లా విద్యాశాఖ తయారుచేసిన పదవ తరగతి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక బుక్ లెట్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుటకు, అదేవిధంగా వంద శాతం ఫలితాలు సాధించడానికి జిల్లా విద్యాశాఖ తయారుచేసిన పదవ తరగతి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక బుక్లెట్ ఎంతో ఉపయుక్తమవుతుందన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, మండల విద్యాధికారులు, పాఠశాలల దత్తత అధికారులు ఈ ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఆచరిస్తూ, మార్చి 2024 లో జరుగు పదవ తరగతి ఫలితాలలో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లు, జిల్లా సైన్స్ అధికారి విజయకుమార్,డి సి ఈ బి అధికారి లింబాజీ, జిల్లా అధికారులు, డిఆర్ఓ నగేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# ఐదు గ్యారంటీలకు ఒకటే దరఖాస్తు : జిల్లా కలెక్టర్





మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి ; రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన వివిధ గ్యారెంటీల కింద ప్రజాపాలన కార్యక్రమంలో లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించి ,రసీదు ఖచ్చితంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ టేక్మాల్ మండలం , వెంకటాపూర్ గ్రామం, అల్లాదుర్గ్ మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రజాపాలన వార్డు సభకు హాజరై తనిఖీ చేశారు. ప్రజా పాలనలో ప్రజలు సమర్పిస్తున్న దరఖాస్తులతో పాటు, ప్రజాపాలన బృందాలు నిర్వహిస్తున్న కౌంటర్లు, ఆయా పథకాల కింద వస్తున్న దరఖాస్తులను పరిశీలించారు.కుటుంబ వివరాలు తెలిపే ధరఖాస్తు ఫారాలలో దరఖాస్తుదారుని వివరాలు , అభయ హస్తం, గ్యారంటి పథకాలు లబ్ది పొందటానికి మహాలక్ష్మి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, చేయూత పథకాల లబ్ది పొందటానికి నిర్ణిత ప్రోఫార్మలో, సూచించిన పూర్తి వివరాలను దరఖాస్తు దారు నమోదు చేసారా లేదా అని పరిశీలించాలని, వారి కుటుంబం నివసిస్తున్న ప్రాంతం, తదితర విషయాలను తెలుసుకొని లబ్ది చేకూరే విధంగా దరఖాస్తు దారునికి అవగాహన కల్పించాలని అన్నారు.దరఖాస్తు ఫారంతో పాటు రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్సు ప్రతులను జత చేసే విధంగా పరిశీలించుకోవాలని సంబంధిత సిబ్బందికి తెలియజేశారు. అప్పటివరకు వచ్చిన దరఖాస్తులను ఆయన పరిశీలించడమే కాకుండా, కౌంటర్లు అన్నింటిని తిరిగి పరిశీలించారు. దరఖాస్తుదారులు ప్రభుత్వం జారీచేసిన దరఖాస్తు ఫారాలలో సమర్పించాలని,ఇందుకు ఎలాంటి డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదని, ఉచితంగానే దరఖాస్తులను సమర్పించుకోవచ్చని తెలిపారు.నాలుగు రోజుల్లో లక్షకు పైగా దరఖాస్తుల రావడం జరిగిందని, ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో షెడ్యూల్ ప్రకారం దరఖాస్తుల స్వీకరణ చేపట్టడం జరుగుందని, ఆ రోజు దరఖాస్తు సమర్పించని వారు మరుసటి రోజు, ఆ తరువాత రోజైన సంబంధిత అధికారులకు అందించవచ్చని తెలిపారు.రేషన్ కార్డు లేని వారు అట్టి కాలంలో లేదు అని, ఆధార్ కార్డు వివరాలు పూరించి సమర్పించవచ్చని తెలిపారు. అవసరైన కౌంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రజలెవరూ ఆందోళన చెందవద్దని ,కేంద్రానికి వచ్చిన ప్రతి ఒక్కరి వద్ద నుండి చివరి దరఖాస్తు తీసుకునే వరకు సిబ్బంది అందుబాటులో ఉంటారని ఆయన తెలిపారు, జిరాక్స్ సెంటర్ల వారు అవసరమైన జిరాక్స్ లు ,ఫోటోలను అధిక ధరలకు వసూలు చేస్తే ఖచ్చితంగా అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు,ఆయన వెంట, ప్రజా పాలన ప్రత్యేక అధికారులు సాయిబాబా , ప్రజాపాలన మండల ప్రత్యేకాధికారిణి కరుణ , స్థానిక ఎంపీడీవోలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పాపన్నపేటలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



పాపన్నపేట మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంఘుసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ నర్సింలు మరియు అధ్యాపక బృందం ఆమె చిత్రపటానికి పూలమాలతో సత్కరించారు. అనంతరం ప్రిన్సిపల్ మాట్లాడుతూ బాలికల కోసం ప్రత్యేక పాఠశాలలను స్థాపించి బాలికల విద్యను ప్రోత్సహించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు గాండ్ల శ్రీనివాస్, సంతోష్, జూలకంటి శ్రీనివాస్, రమేష్, ప్రవీణ్ కుమార్, చందర్, రాములు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు..



బెజ్జంకి,సూర్యన్యూస్: మండలంలోని ఆయా గ్రామాల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాల వద్ద బిఎస్పీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యుడు పెద్దోళ్ళ శ్రీనివాస్ యాదవ్,స్వేరోస్ నెట్ వర్క్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొర్ర సురేష్ కుమార్,జిల్లా నాయకుడు ఉప్పులేటి బాబు,ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు,కళాశాల సిబ్బంది, విద్యార్థులు జ్యోతిరావు పూలే,సావిత్రిబాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల మహిళా సిబ్బందిని స్వేరోస్ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఎస్పి, స్వేరోస్,ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి



పెద్ద శంకరంపేట మేజర్ న్యూస్ : మండల పరిధిలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి సలుపుతామని విద్యుత్ శాఖ డిఈ కృష్ణారావు అన్నారు బుధవారం పెద్ద శంకరంపేటలో విద్యుత్ వినియోగదారుల సదస్సు నిర్వహించారు ఈ సదస్సులో పలువురు ఉద్యోగ వినియోగదారులు పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు ఈ విషయపై మాట్లాడుతూ మండల పరిధిలో విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ సమస్యలు ఏవైనా ఉంటే మండల విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు సమస్యలు అధికారులు దృష్టికి వచ్చిన వెంటనే సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులు కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఏడి మోహన్ బాబు ఈ శ్రీకాంత్ విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు

# కరెంట్ సమస్య లేకుండా చేస్తాం : సిజిఎం బిక్షపతి



మునిపల్లి : గ్రామాల్లో కరెంట్ సమస్య లేకుండా చేస్తామని సిసిజిఎం రూరల్ జోన్స్ బిక్షపతి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం బుదేరా గ్రామాన్ని విద్యుత్ శాఖ అధికారులతో కలిసి సందర్శించి పురవీధులను పరిశీలించారు. అనంతరం ప్రజలకు కరెంట్ సమస్య చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని, అందుకు సంబంధిత శాఖ అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ప్రభుత్వం ప్రకటించిన 200 యూనిట్ల కరెంటును అందించేందుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఆయన వెంట ఎస్ఈ మాధవరెడ్డి, డిఈలు శ్రీనివాస్, సురేందర్ రెడ్డి, ఏడిఈ వీరారెడ్డి, ఎంపీడీవో హరినందన్ రావు, ఏఈ ప్రశాంత్, ఎస్ ఏఓ ప్రభు, గ్రామ సర్పంచ్ గౌరమ్మ, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి , మాజీ ఎంపిటిసి మనోహర్ తదితరులు ఉన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్



గజ్వేల్, మేజర్ న్యూస్; గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఎన్సీ.రాజమౌళి గుప్తా పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతినిత్యం పట్టణంలోని 20 వార్డులలోనీ తడి చెత్త, పొడి చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ లో వేరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇంతవరకు పేరుకుపోయిన చెత్తను, వేరు చేసే పనులను పరిశీలించారు. తడిచెత్తతో చేసే ఎరువు పనులను, అలాగే డంప్ యార్డ్ లోని ఉన్న చెట్లను, లైట్లను, ఎఫ్ఎస్టీపీ ను సందర్శించి సిబ్బందికి తగు సూచనలు చేశారు. వారి వెంట ఏఈ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా ప్రారంభమైన అమీన్ పూర్ సబ్ పోస్టాఫీస్

## సంగారెడ్డి తపాలా మండలాధికారి ఎల్.వి. మురళి కుమార్

అమీన్ పూర్ మేజర్ న్యూస్ ; సంగారెడ్డి పోస్టల్ డివిజన్ పరిధిలో గల అమీన్పూర్ గ్రామంలో కొత్తగా సబ్ పోస్టాఫీస్ ను ప్రారంభించినట్లు సంగారెడ్డి తపాలా మండలాధికారి మురళి కుమార్ బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.అమీన్ పూర్ పోస్ట్ ఆఫీస్ కు 502033 పిన్ కోడ్ కేటాయించినట్లు తెలిపారు. అమీన్పూర్ పోస్టాఫీస్ బట్వాడా పరిధిలోని ప్రజలందరూ 502033 పిన్ కోడ్ ని వినియోగించుకుని సత్వర బట్వాడ పొందడం తో పాటు పోస్ట్ ఆఫీస్ వారు అందించే సేవలను వినియోగించుకోవాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు.

# ఘనంగా క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలు



తూప్రాన్ మేజర్ న్యూస్ : మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బుధవారం తూప్రాన్ లోని స్థానిక జెడ్పిజిహెచ్ఎస్ బాలికల పాఠశాల లో క్రాంతి జ్యోతి సావిత్రిబాయి పూలే 193 వ జయంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా మెదక్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు చిన్న లింగ్ మల్లికార్జున్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఫ్లోరెన్స్ గారిని సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి లక్ష్మి గారిని ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫ్లోరెన్స్ గారు, లక్ష్మి గారు, విజయ్ కుమారి గారు ఉపాధ్యాయ బృందం బీసీ సంఘం నాయకులు బండ నాగరాజు యాదవ్, దుర్గి శివ, గడ్డం వెంకట్, బాలేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే సమాజ పురోభివృద్ధి

● సంపూర్ణ అక్షరాస్యత రాష్ట్రంగా తెలంగాణ ఎదగాలి ● సావిత్రి బాయి పూలే జయంతి కార్యక్రమంలో కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవిద్యతోనే సమాజ పురోభి వృద్ధి సాధిస్తుందని అందుకోసం సమాజంలోని ప్రతి ఒక్కరు అక్షరాస్యులుగా ఎదగాలని అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలె జగన్నాదం ఆకాంక్షించారు. పూలే యువజన సంఘం ఓ.బి.సి పిఎఫ్ ఆధ్వర్యంలో సహారాస్టేట్స్‌లో ఏర్పాటు చేసిన సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమంలో అఖిల భారత విశ్వకర్మ మహాసభ అధ్యక్షులు కౌలె జగన్నాదం, గౌరవ అధ్యక్షురాలు సావిత్రి పట్నాల, కోశాధికారి ఆవంచ మురళి, చామకూర రాజు, శ్రీధర్, స్వామి, అశోక్, ఉపేంద్రయాదవ్, కె.వి.గౌడ్, వెంకట్‌రెడ్డి పాల్గొని పూలే చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళ్లుఅర్పించారు. భారత దేశ మొట్ట మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే స్పూర్తిని నేటి యువత అందిపుచ్చుకొని సంపూర్ణ అక్షరాస్యత సాధించే విధంగా సమాజాన్ని తీర్చి దిద్దాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జగన్నాదం ఆకాంక్షించారు. జాతి నేతల స్పూర్తితో మంచిసమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన కోరారు.

## శ్రీ రాముని జీవితమే మానవాళికి ఆదర్శం

● శ్రీ రాముని మందిరమే స్వాభిమాన సంకేతం
● నేడు వనస్థలిలో శ్రీ రామ స్పర్శ అక్షింతల పంపిణీ
● హిందూత్వ వాది తడకమళ్ల రవికుమార్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఎన్నో సంవత్సరాల పోరాటం లక్షల మంది బలిదానం తర్వాత జనవరి 22 న అయోధ్య నగరంలో రామమందిర ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో భాగంగా అయోధ్య దేవాలయం నుంచి స్పర్శ అక్షంతలు మనందరికి చేరవేయడం జరుగుతుందని అదృష్టంగా భావించి అక్షింతల పంపిణీ కార్యక్రమంలో కాలనీల వాసులు పాల్గొనాలని హిందుత్వ వాది, ఆర్య వైశ్య సంఘం నాయకులు తడకమళ్ల రవికుమార్ తెలిపారు. శ్రీ రామ స్పర్శ అక్షింతకు గురువారం ఉదయం 9 గంటలకు వనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గడపగడపకు వెళ్లి స్వామి వారి అక్షింతల అందజేత కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పవిత్రమైన కార్యక్రమంలో ప్రతి ఒక్కరు పాల్గని ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని రవికుమార్ తెలిపారు.

## కెపిహెచ్‌బి కాలనీలో ఇంటింటికి అయోధ్య శ్రీరాముని అక్షింతల పంపిణీ

కూకట్ పల్లి మేజర్ న్యూస్ : అయోధ్య శ్రీ రామ జన్మభూమి తీర్ధ క్షేత్రం ట్రస్ట్ ఆదేశానుసారం కేపిహెచ్ బి కాలనీ శ్రీ వెంకటేశ్వర బస్తి ఆధ్వర్యంలో బుధవారం 3వ ఫేస్ ఎల్ఐసి ఫ్లాట్స్ ఒకటో నెంబర్ దగ్గర నుంచి 46 నెంబర్ వరకు ప్రతి ఇంటికి వెళ్ళి అక్షితలను పంపిణీ చేశారు. అయోధ్యలో భగవాన్ శ్రీ రాముడి భవ్య మందిర నిర్మాణానికి సమస్త సమాజం నుండి సాత్విక భావనతో విరాళాల సేకరణలో భాగంగా 2021న నిధుల నీకరణలో భాగంగా కులమతాలకు అతీతంగా విరాళాల సేకరన చేశారు. దాన్లో భాగంగా కెపిహెచ్బి కాలనీలో హిందూ సోదరుడు కొల్లా శంకర్ , ముస్లిం సోదరుడు షేక్ సత్తార్ క్రిస్టియన్ సోదరులు వినోద్ కుమార్ హెన్రీ నుంచి నిధులు సేకరణ చేశారు. ట్రస్ట్ ఆదేశానుసారం అక్షితల వితరణ సందర్భంగా ముందుగా హిందూ , ముస్లిం ,క్రిస్టియన్ ,సోదరులకు అక్షతలు ఇచ్చి వారిని శాలువాతో సన్మానించి అక్షితల వితరణ కార్యక్రమమును ప్రారంభించారు.ప్రజలు ఎంతో ఆనందంతో అక్షితలను తీసుకుంటూ ఇంతటి మహాభాగ్యాన్ని అందించిన ట్రస్టు సభ్యులకు మా యొక్క ధన్యవాదాలు తెలియజేశారు, మాకు ఇంటికి తీసుకొచ్చి ఇవ్వటం మహాద్భుతం అని అన్నారు, మాకు అందజేసినటువంటి ప్రజలు చాలా సంతోషాన్ని వ్యక్తపరిచారు.





బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో కెపిహెచ్బి డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు బుధవారం ఆయనను కలిసి పూల బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలేని కేంద్రం గుర్తించాలి

### రాయ బండి పార్టీ కార్యాలయంలో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :భారతదేశ మొట్టమొదటి మహిళా పంతులమ్మగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా ప్రకటించాలని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాయబండి పాండురంగ చారి, పార్టీ సలహాదారులు కామేష్ రావు లు డిమాండ్ చేశారు. బుధవారం సావిత్రిబాయి పూలే 193వ జయంతి వేడుకలను కొత్తపేటలోని వర్కర్స్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పాండురంగచారి మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా సంఘసంస్కరణి,దేశవు మొదటి ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సంఘంలో నిలిచారని అన్నారు. పీడిత , దళిత వర్గాల విద్యాభివృద్ధికి చేసిన కృషినీ కొనియాడారు యుక్త వయసులోనే సమాజ శ్రేయస్సు ను దృష్టిలో పెట్టుకొని అణగారిన వర్గాల బాలికలకు పాఠశాలలు పెట్టి, ఎన్ని ఆటంకాలు సృష్టించిన వాటిన అధిగమించి గొప్ప మాతృమూర్తి అని కొనియాడా రు. మూడ విశ్వాసాలు ఆచరించనంత కాలం ప్రజల జీవితాల్లో ఎలాంటి మార్పు రాదని గుర్తించి, క్రాంతి బాయిగా ప్రజలందరూ పిలుచుకునే సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశ చరిత్రలో ధృవతారగా వెలుగుతూనే ఉంటుందన్నారు.కామేశ్వర రావు మాట్లాడుతూ నిరక్షరాస్యను రూపుమాపి సంపూర్ణ అక్షరాస్యతను సాధించాలనే లక్ష్యంతో దేశంలో ప్రశ్నించే తత్వం రావాలంటే విద్యనే ప్రధానమైన ఆయుధమని ఆమె గుర్తించారన్నారు.
నాణ్యమైన విద్య ప్రతి ఒక్కరికి అందించాలనే దృఢసంకల్పంతో సావిత్రిబాయి తన వ్యక్తిగత జీవితాన్ని త్యాగం చేసి విద్యా బోధనకు అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు.సాంఘిక దురాచారాల నిర్మూల కోసం బెదరకుండా ఆమె శౌర్యాన్ని ప్రదర్శించే వారనీ గుర్తు చేశారు. ప్రజలందరూ ఆమె ఆశయాలను కొనసాగించిన పుడే ఆమెకు మనమిచ్చే నిజమైన నివాళులు అని అన్నారు.ఈ కార్యక్రమంలోఎస్వి. రాములు,కొప్పు యాదయ్య, మోత్కూరు మల్లాచారి,మట్టోజు స్వామి, అన్నదాన భాస్కర్,వెంకట్రెడ్డి,అనురాధ, కళ,అశ్విని,శ్రీలత, కీర్తి,కృష్ణమాచారి,తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు ఎంపికైన రితికకు సన్మానం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఖేలో ఇండియాలో భాగంగా హిమాచల్ ప్రదేశ్ లో జరగనున్న జాతీయ స్థాయి మహిళల హాకీ నేషనల్ ఛాంపియన్షిప్ కు కెప్టెన్ గా వ్యవహరిస్తున్న రితిక పాండేను అరోరా కాలేజీ యాజమాన్యం ఘనంగా సన్మానిం చింది. కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ప్రదోష్ చంద్ర పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై ఆమెను సన్మానించారు. తమ కాలేజీలో విద్యను అభ్యసిస్తూ జాతీయ స్థాయి పోటీలకు సారథ్యం వహించడం తమకెంతో గర్వకారణంగా ఉందని కాలేజీ అధ్యాపకులు దీపిక విజయశ్రీయులు అన్నారు.

## 2023 ఉత్తమ సేవా పతకం అందుకున్న ఇన్‌స్పెక్టర్ మధును అభినందించిన జాయింట్ సీపీ సత్యనారాయణ



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించే పోలీసు సేవా పథకం 2023ను సిటీ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ చేతుల మీదుగా అందుకున్న ఇన్స్పెక్టర్ మధు. ఈ పథకాలను ఏటా తమ సర్వీసులో ఉత్తమ ప్రతిభను కనబరిచిన పోలీస్ ఉద్యోగులకు పోలీస్ శాఖ అందించనున్నది. రిజర్వ్ ఇన్స్పెక్టర్ కన్నం మధుకు సేవా పథకం బహుకరించిన జాయింట్ సీపీ ఈ సందర్భంగా అభినందించారు.

## కార్పొరేటర్ లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఆఫీసర్స్ కాలనీ కమిటి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃబిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కమిటి బుధవారం కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పోరేటర్‌ను శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కాలనీలోనెలకొన సమస్యలను కార్పోరేటర్‌కు వివరించి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. స్పందించిన కార్పోరేటర్ కాలనీ సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ నూతన అధ్యక్షులు బాలాజీ, ఉపాధ్యక్షులు వెంకటేష్, పవిత్ర, ప్రధాన కార్యదర్శి మహేష్‌గుప్తా, జాయింట్ సెక్రటరీ యాదగిరి, ఆర్గనైజింగ్ సెక్రటరీ రామ్మోహన్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## బీసీల సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి ఉత్తమ్



అంబర్ పేట, మేజర్ న్యూస్ ః బీసీ ల సమస్య లను పరిష్క రిస్తామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధ వారం తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ని కలిసిన తెలంగాణ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చందర్ . ఈ సందర్భంగా బీసీ ఉద్యోగుల సమస్యలపై మంత్రికి వినతి పత్రం అందజేశారు డాక్టర్ సాయి చేతన్ కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ముషీరాబాద్ శాసనసభ్యులు శ్రీ ముఠా గోపాల్ ని నూతన సంవత్సర సందర్భంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న లక్ష్మీ గణపతి దేవాలయం చైర్మన్ మరియు ముషీరాబాద్ నియోజకవర్గం మీడియా సెల్ ఇంచార్జ్ ముచ్చకుర్తి ప్రభాకర్, సీనియర్ నాయకులు శంకర్ ముదిరాజ్, ఎం.వి జనార్ధన్ తదితరులు.ముషీరాబాద్ మేజర్ న్యూస్



మీర్పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ పరిధిలోని తిరుమలనగర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను బుధవారం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డి లు ఆవిష్కరించారు. . ఈ సందర్భంగా వారు కాలనీ అభివృాఎద్ధి విషయమై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు పి.మల్లేష్ గౌడ్, సెక్రటరీ అమరేంద్ర బాబు, ముత్యం వెంకన్న గౌడ్, చంద్రశేఖర్, శ్రీనివాస రావు, దాస్, రాజు, రఫీక్, జైపాల్ నాయుడు, మురళీకృాఎష్ణ, శశికళ మరియు కార్యవర్గం మరియు బీఆర్ఎస్ నాయకులు శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

## ప్రజల శ్రేయస్సు కోసం ప్రజా పాలన కార్యక్రమం

### ప్రజలకు కాంగ్రెస్ పార్టీపై పూర్తి విశ్వాసం కలిగే విధంగా కార్యకర్తలపై ఉంది : బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా పాలన కార్యక్రమంలో ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల్లా పనిచేసే ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూడాలని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తెలిపారు. బుధవారం బాలానగర్ ఫతేనగర్లలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో ఆయన పాల్గొని పలు అంశాలను అడిగి తెలుసుకున్నారు. ఫతేనగర్ లో స్థానిక నాయకులు సమస్యలపై వివరించారు. ఇంజనీరింగ్ అధికారి వ్యవహార శైలి బాగోలేదని స్థానికులు బండి రమేష్ దృాఎష్టికి తీసుకువచ్చారు. వెంటనే ఏఈ పవన్ కుమార్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యలు తీర్చడానికి పార్టీలకు అతీతంగా అధికారులు పనిచేయాలి తప్ప ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి కాదని దుయ్యబట్టారు. ఫతేనగర్ లో దరఖాస్తులు ఇప్పటివరకు ప్రజల నుంచి ఎన్ని వచ్చాయని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల రమేష్ ,వుప్ప రెడ్డి, సతీష్ రెడ్డి ,కొప్పి శెట్టి దినేష్ కుమార్, గూడెపు నాగరాజు, బాకీ , సునీల్ యాదవ్ ,నలిని కాంత్, రాజేష్ గౌడ్, మధు ,అనిల్ ,అమీద్, మహేందర్, సలీం, రాజు పటేల్

### జగదీశ్వర్ గౌడ్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన విద్యకల్పన గౌడ్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్ ను నివాసంలో నూతన సంవత్సరం సందర్భంగా నియోజకవర్గం నాయకులు ఏకాంత్ గౌడ్, విద్యకల్పన గౌడ్ లు వివేకానంద నగర్ డివిజన్ నాయకులతో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో గాంధీ సుబ్బారావు, మురళీకృాఎష్ణ, పల్నాటి అశోక్, గణేష్ గౌడ్, జితేందర్, శృాఎతి గౌడ్,పోతురాజు, నాగరాజు, దయాకర్ రెడ్డి, బొట్టు శ్రీను, విష్ణుమూర్తి, వినోద్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నరు.

## శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్‌లో మూడో రోజుకూడ శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన యజ్ఞం కార్యక్రమంకు విశేషస్పందన





సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃబేగంబజార్ ధర్తీమాత దేవాలయం మార్వాడి హిందీ విద్యాలయం ప్రక్కనగల చారిత్రాత్మకమైన శ్రీజగన్నాథ్ ద్వార్ మఠ్ ఖాకీ అఖాడా ప్రాంగణంలో మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్ ఆధ్వర్యంలో జనవరి 1వ తేదినుంచి జనవరి,7వ తేదివరకు కొనసాగే “అమృత్ మహోత్సవ్ – శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం” రెండో రోజు ప్రవచనాల బోధన కార్యక్రమంలో భాగంగా బుధవారం రాధే కృష్ణ-రాధే కృష్ణ....రాధే రాధే....అనే నామస్మరణతో ఈ ప్రాంగణం దద్దరిల్లిపోయింది. ఈ సందర్భంగా మఠం ప్రాంగణంలో మఠం నిర్వాహకులు శ్రీశ్రీ 108 శ్రీమహంత్ జయదేవ్ దాస్‌జీ ఖాకి మహరాజ్‌గారి ప్రియ శిష్యులు బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ చేత శ్రీమద్ భాగవత్ కథా జ్ఞాన మహయజ్ఞం కార్యక్రమం మధ్యాహ్నం 3.00 గంటలనుంచి సాయంత్రం వరకు ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బాల్‌యోగి బ్రహ్మర్షి అమృతదాస్ ఖాకీజీ మహరాజ్ వరాహ అవతార్ కపిల్ ఉపాఖ్యాయాన్,ధృవ్ చరిత్ర వృత్తాంతం కథ మహాత్యం ప్రవచనాల గురించి భక్తులందరికి ఎంతో భక్తితో వివరించి,వారిని భక్తి,అధ్యాత్మికంలోకి మునిగేవిధంగా వివరించారు. ఈ భాగవత్ కథా జ్ఞాన మహాయజ్ఞంలో మహిళలు ఎంతో భక్తిలో మునిగిపోయి,ఆనందోత్సవంతో నృత్యంచేసి,భక్తిలో మునిగిపోయారు. ఈ ఈ జ్ఞాన మహాయజ్ఞం కార్యక్రమంకు విచ్చేసిన భక్తులు శ్రీమద్ భాగవత్ కథను ఎంతో శ్రద్ధగా,భక్తితో తిలకించి,తమ జన్మను ధన్యం చేసుకున్నారు. అనంతరం భక్తులందరికి ప్రసాద వితరణ,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.



ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి ని, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారవు శ్రీనివాస్ రెడ్డిల ను బుధవారం హెచ్ బి కాలనీ డివిజన్ లక్ష్మీనగర్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలుతెలిపారు. ఈ సందర్భంగా వారు శాలువాతో సత్కరించి వుష్పగుచ్చం అందజేశారు. అనంతరం కాలనీ అభివృాఎద్ధికి సంబందించి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు రామ్మోహన్ రావు, ఉపాధ్యక్షులు కృాఎష్ణమోహన్, ప్రధాన కార్యదర్శి కోటిరెడ్డి, కోశాధికారి జి. రాంరెడ్డి, సంయుక్త కార్యదర్శులు మూర్తి, ప్రచార కార్యదర్శి బి. శ్రీనివాస్ రెడ్డి, యాదవ రెడ్డి, కార్యవర్గసభ్యులు మరియు స్థానిక నాయకులు కామేశ్వర రావు, రాజేశ్వర రావు, సుబ్బారెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ గౌడ్, నిసార్ అహ్మద్ గోరి తదితరులు పాల్గొన్నారు.కాప్రా,మేజర్ న్యూస్ :

## డిఎంఈ డా.త్రివేణి-అకాడమి డిఎంఈ డా. శివరామ్‌లను సత్కరించిన డా. బి. నాగేందర్





సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃవైద్య ఆరోగ్య శాఖలో డి.ఎం.ఈ.గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా. బి.త్రివేణి,అకాడమి డి.ఎం.ఈ.గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన డా.శివరామ్‌లు ఉస్మానియా ఆసుపత్రిలో నూతనంగా రెన్నోవేషన్ చేసిన ఓ.పి. క్లినిక్,గ్యాస్ట్రో ఏంటారాలాజీ,నెఫ్రోలాజీ విభాగాలను ప్రారంభించిన నేపథ్యంలో ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.బి. నాగేందర్ ప్రత్యేకంగా వారికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాకప్పి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా డా. బి.నాగేందర్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## మంత్రి సీతక్కను కలిసి వినతిపత్రం అందజేసిన రాష్ట్ర ఎరుకల సంఘం ప్రతినిధులు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃరాష్ట్ర పంచాయతీరాజ్,స్త్రీ,శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనుసూయ సీతక్కాను రాష్ట్ర ఏరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కెంబసారం కృష్ణ,ప్రధాన కార్యదర్శి కురకుల కృష్ణ,సలహాదారులు చంద్రయ్య,కుతాడి నర్సింహ,ఉపాధ్యక్షులు డి. కృష్ణ,కుతాడి రవి,కార్యదర్శి బాబురావు,ప్రేమ్‌కుమార్,భుజంగం,ముత్యాల ప్రతినిధి బృందం మర్యాద పూర్వకంగాకల్సి శాలువాకప్పి ఘనంగా సత్కరించి,ఏరుకల సంఘం కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన ప్రత్యేక వినతిపత్రంను రాష్ట్ర మంత్రి సీతక్కకు అందజేశారు. అందుకు ఆమె స్పందించి,ఏరుకల కులస్థులు ఏదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో తనవంతు సహకారం అందజేస్తానని తగిన హామీ ఇచ్చారు.

## పబ్లిక్‌గా మారనున్న హెచ్‌ఆర్‌హెచ్ తదుపరి సేవలు



హైదరాబాద్, మేజర్ న్యూస్: హెచ్‌ఆర్హెచ్ నెక్స్ట సర్వీసెస్ లిమిటెడ్, ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ)తో ఇటీవల పబ్లిక్ మార్కెట్లోకి ప్రవేశించిన బిపిఓ పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న సంస్థను నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్ఇ) ఓపెనింగ్ బెల్ వేడుకలో నమోదు చేసింది. నేడు.హెచ్‌ఆర్హెచ్ నెక్స్ట సర్వీసెస్ లిమిటెడ్కి చెందిన ప్రముఖులు, ఇతర విశిష్ట అతిథులు హాజరైన దీపం వెలిగించే కార్యక్రమంతో ప్రారంభమైన ఈ కార్యక్రమం మెర్క్యూర్ హైదరాబాద్ ఎన్ఎస్ఇ లో జరిగింది. ఎన్ఎస్ఇ ప్రతినిధులు సెంథిల్మురుగన్ ఆర్ఎన్ అభిషేక్ లిస్టింగ్ సర్టిఫికేట్ను హెచ్‌ఆర్హెచ్ నెక్స్ట సర్వీసెస్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అంకిత్ షాకు అందించడంతో పెట్టుబడిదారులు మరియు వాటాదారులు ఈ మైలురాయిని చూశారు. ఓపెనింగ్ బెల్ ఈవెంట్లో ఫిన్షోర్ మేనేజ్మెంట్ సర్వీసెస్ నుండి బ్రల్మ్ ఎస్ రామకృాఎష్ణ అయ్యంగార్ కూడా పాల్గొన్నారు. మేము ఈరోజు ఐపీవో బెల్ మోగిస్తున్నప్పుడు, ఇది మా భాగస్వామ్య విజయాలు మరియు మన కోసం ఎదురుచూస్తున్న ఉత్తేజకరమైన అవకాశాలకు చిహ్నంగా ప్రతిధ్వనించనివ్వండి అని అంకిత్ షా సభను ఉద్దేశించి ప్రసంగించారు.

# కోర్ ఇంజనీరింగ్‌కు మంచి భవిష్యత్తు: శ్రీభరత్

పటాన్ చెరు మేజర్ న్యూస్ ; సంప్రదాయ కంప్యూటర్ సైన్స్ ఉద్యోగాలపై కృత్రిమ మేధ ప్రభావం చూపుతున్న నేపథ్యంలో, సివిల్, మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, సిరోస్పేస్ వంటి కోర్ ఇంజనీరింగ్ బ్రాంచ్లకు ప్రాధాన్యం పెరుగుతోందని గీతం అధ్యక్షుడు ఎం. శ్రీభరత్ అన్నారు. హైదరాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో 'టన్నెలింగ్'పై బుధవారం నిర్వహించిన ఒక రోజు కార్యశాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి శ్రీభరత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కృత్రిమ మేధ వల్ల కంప్యూటర్ సైన్స్ ఉద్యోగాలపై క్రమంగా ప్రభావం పడుతోందన్నారు.








అదే సమయంలో మనదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ఏడున్నర లక్షల కోట్లను ప్రభుత్వం వెచ్చిస్తోందని చెప్పారు. వర్ధమాన ఇంజనీర్లకు ఇదో మంచి అవకాశమని, వారు ఎంచుకున్న ఇంజనీరింగ్ బ్రాంచ్లలో మంచి పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని, అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఆయన సూచించారు. టన్నెలింగ్, భూగర్భంలో నిర్మాణాలు దేపట్టడంపై లోతైన జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిశ్రమకు చెందిన సలుపురు ప్రముఖులు పాల్గొన్నారు. జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ) భవిష్యత్తు ప్రణాళికలు, ప్రస్తుతం నవరత్న హోదా మహారత్నగా మారబోతున్న విషయాన్ని ఆ సంస్థ జనరల్ మేనేజర్ (పరిశోధన, అభివృద్ధి) ఎస్.కె.చౌరిసియా చెప్పారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, 2040 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారబోతోందని ఆశాభావం వెలిబుచ్చారు. నవంబర్ నెలలో ఉత్తరాఖండ్ లోని సిల్క్యారా టన్నెల్ ప్రమాదం, అందులో చిక్కుకున్న వారిని కాపాడడానికి చేసిన ప్రయత్నాలు, ఉపయోగించిన ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాల గురించి ఆత్మీయ అతిథిగా పాల్గొన్న స్క్రయ్డోన్ ఇన్ఫ్రా అండ్ మెన్డింగ్ ఎండీ, ముఖ్య కార్యనిర్వహణాధికారి సిరియాక్ జోసెఫ్ వివరించారు. ఆ సనుయంలో ఎదురైన సవాళ్లు, సమష్టిగా తాము వాటిని అధిగమించిన

తీ ర ం ు న ు

తెలిపారు. రోజురోజుకు మారుతున్న సాంకేతికతపై పట్టు సాధించి, తనును తాము ముందజంలో ఉంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. సొరంగాలు, భూగర్భ ప్రదేశాలకు సంబంధించిన జియోటెక్నికల్ సరిశోధనలపై విలువెట్టి అంతర్దృష్టులను హైదరాబాద్ లోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా సలహాదారు ప్రొఫెసర్ డి.సి.రెడ్డి అందించారు, సిల్క్యారా టన్నెల్ చిక్కుకున్న వారిని రక్షించే కార్యక్రమంలో సిరియాక్ జోసెఫ్ పాత్రను గీతం కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశా ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ, ఇతర అతిథులను కూడా పరిచయం చేశారు. సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అఖిలేష్, చేపూరి స్వాగతోపన్యాసం చేయగా, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ సి.శ్రీనివాస్ వందన సమర్పణ చేశారు.

# సావిత్రి బాయిపూలే సేవలు మరువలేనివి

– డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్, మేజర్ న్యూస్; సావిత్రి బాయిపూలే సేవలు మరువలేనివని సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకుని సమాజ మార్పుకై పయనిద్దామని సావిత్రి బాయిపూలే 193 జయంతి సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పిలుపునిచ్చారు. బుధవారం గజ్వేల్ మండలంలోని అనంతరావుపల్లి గ్రామంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. విద్య కోసం సావిత్రి బాయి ఎంతో కృషి చేశారన్నారు. తన ఇంటినే పాఠశాలగా మార్చి ఎంతో మందికి విద్యను అందించారని ప్రశంసించారు. తన భర్త జ్యోతిరావుపూలేతో కలిసి ఆనేక సేవా కార్యక్రమాలను చేపట్టారని గుర్తు చేశారు. అలాంటి మహనీయుల బాటలో మనం నడువాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గద్ద రాజు, గద్ద కనుకరాజు, మంకిడి శరత్, బైరం రాజు పిల్లలు పాల్గొన్నారు.

# శ్రీ వీర హనుమాన్ మందిర శిఖర ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్



సదాశివపేట సూర్య మేజర్ న్యూస్ : సంగారెడ్డి నియోజకవర్గం ఆత్మకూరు మండలంలోని మాలపాడు గ్రామంలోని శ్రీ వీర హనుమాన్ మందిర శిఖర ప్రతిష్టాపన వివిధ పూజా కార్యక్రమంలో పాల్గొన్న సంగారెడ్డి శాసన సభ్యులు గౌరవ శ్రీ చింత ప్రభాకర్. ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన ప్రతి మనిషికి ఈ కాలంలో ఎంతో అవసరం అని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని భగవంతుని ధ్యానించడంలోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని వీర హనుమాన్ కృపతో ఈ గ్రామ ప్రజలు సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో వెరిజిల్లాలని ఈ నూతన కొత్త సంవత్సరంలో ఈ కార్యక్రమంలో పాలు పంచుకునే భాగ్యం కల్పించిన గ్రామ ప్రజలందరికీ నమస్కారాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కృష్ణ ఎంపీటీసీ సంతోష్ గౌడ్ సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి రైతుబంధు అధ్యక్షులు అమరేందర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు ఎంపిటిసిలు సత్యనారాయణ సునీత సుధాకర్ వెల్టూరు సర్పంచు లక్ష్మారెడ్డి గ్రామ వార్డు సభ్యులు పార్టీ సీనియర్ నాయకులు యాదగౌడ్ మాజీ సర్పంచ్ అమరేందర్ రెడ్డి నాయకులు రాందాస్ శ్రీశైలం బాలరాజు గౌడ్ కురుమ యువత నాయకులు రమేష్ వీరన్న రాజు రాములు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుంది

కాంగ్రెస్ నాయకులు కాట శ్రీనివాస్ గౌడ్.

పటాన్ చెరు రూరల్ మేజర్ న్యూస్ ; సంక్షేమ పథకాలు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మించిన పార్టీ లేదని కాంగ్రెస్ నాయకుడు కాట శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం పటాన్ చెరు మండల పరిధిలో ఇస్నాపూర్,పాశ మైలారం, రుద్రారం గ్రామాలలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ పది సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పథకాలు అందక తెలంగాణ రాష్ట్ర ప్రజలు అయోమయంలో ఉన్నారని అన్నారు. తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలు పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు.గత ప్రభుత్వం ప్రచార ఆర్భాటాల పథకాలు ప్రజలకు చేరడం కన్నా ఆ పథకాల గురించి ప్రభుత్వం వ్యాయం చేసిన నిధుల వల్లే ప్రస్తుతం రాష్ట్రం దినావస్తులో పడిందని అన్నారు.రాష్ట్ర ఖజానాను దివాలా తీయించిన బా.రా.స ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా పేద ప్రజ గురించి కాకుండా పార్టీ నాయకులు ఆర్థికంగా ఎదగడం గురించి ఆలోచించిందని అన్నారు. ప్రస్తుతం



కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాల వల్ల పేద ప్రజలు ఉపశమనం పొందేలా ఉన్నారని అన్నారు.ఏదైనా ప్రభుత్వం ఒక పథకం ప్రవేశపెడితే దానివల్ల రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాల ప్రజలకు ఎంత మేరకు లబ్ధి చేకూరుతుందో విశ్లేషించి ప్రవేశ పెడితే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని అన్నారు.ఆర్భాటాలపథకాల వల్ల రాష్ట్రం ఎంత వెనుకబడిపోయిందో ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు.ఈ సందర్భంగా ఇస్నాపూర్,పాశమైలారం,రుద్రారం గ్రామాలలో ప్రజాపాలనకు విశేష స్పందన కనబడింది.

# కొనసాగుతున్న ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

బెజ్జంకి,సూర్యన్యూస్: మండల పరిధిలోని చీలాపూర్,చీలాపూర్ పల్లి,రేగులపల్లి గ్రామాల్లోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఎంపీడీఓ దమ్మని రాము,తహసిల్దార్ శ్యామ్ హాజరై బుధవారం ప్రారంభించారు.అనంతరం ఆయా గ్రామ పంచాయతీల వద్ద అభయ హస్తం గ్యారెంటీ సంక్షేమ పథకాల కోసం ప్రజల నుండి అధికారులు దరఖాస్తులను స్వీకరించారు.ఆయా గ్రామాల సర్పంచులు రావుల మొండయ్య, ఎర్రవెల్లి మమత,జెల్లా ఐలయ్య,ఉప సర్పంచులు,ఎంపీటీసీలు,ఎంపీఓ విష్ణు వర్ధన్, ఎంఈఓ పావని,ఆర్ఐ



సుహాసిని,ఐసిడిఎస్ సూపర్ వైజర్ నాగరాణి,పంచాయతీ సెక్రెటరీ జీవన్ రెడ్డి, శ్రీనివాస్,వార్డు సభ్యులు తదితరులు హజరయ్యారు.

# క్వారీలపై పోలీసుల దాడులు

నిల్వ ఉంచిన పేలుడు పదార్థాలు స్వాధీనం
ముగ్గురి అరెస్టు – పరారీలో మరో నలుగురు

పటాన్ చెరు మేజర్ న్యూస్ : కంకర క్వారీలో గుట్టలను పేల్చేందుకు వినియోగించే జెలిటన్ స్టిక్స్ అక్రమంగా నిల్వ ఉంచిన క్వారీపై బుధవారం పోలీసులు దాడి చేశారు. పోలీసుల వివరాల మేరకు పటాన్ చెరు మండలం లక్దారం లోని క్రషర్ల వద్ద గుట్టలు పేల్చడానికి వినియోగించే పేలుడు పదార్థాలను అక్రమంగా నిల్వవుంచిన వెన్ సాయి మెటల్స్ , పిఎమ్ ఆర్ క్వారీ ల పై పోలీసులు దాడి చేశారు.అక్రమంగా నిలువ ఉంచిన 800 జీలటన్ స్టిక్స్, 35 డిటోనేటర్లు,180 ఐడియన్ బూస్టర్ లు,1375 ఎలక్ట్రిక్ డిటోనేటర్లు, 375 డిటా నేటరింగ్. తదితర పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. క్రషర్ ఇన్చార్జి రాధాకృష్ణ బ్లాస్టర్ లింగస్వామి సుప్రవైజర్ సుబ్బారెడ్డి లను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. నిర్వాహకులైన ఉమాదేవి, ప్రీతం రావు రమేష్ ఆదర్శ రెడ్డిలు పరారీలో ఉన్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.